# పార్వతీ శంకరీయం

వాని

శంకరం మామయ్య రాక రాక మా యింటికి వొచ్చాడు. అందరికీ సరదా వేసింది రకరకాలుగా సరదా వేసింది.

నాన్నకి ఫోన్ చేశా, పక్కింటికెళ్లి. నాన్న ఫోన్‌లోనే సంతోషంవెలిబుచ్చారు, శంకరం మామయ్యని తనువొచ్చేవరకూ ఎంగేజ్ చెయ్యమన్నారు.

మామయ్య ఇంట్లోకి రాగానే పార్వతత్త ఇంట్లోకి పరుగెత్తి వంటింట్లో మామ్మతో చెప్పింది. మామ్మ వంటమానేసి శంకరం మామయ్యని పలకరించడానికి వరలివొచ్చింది. మామ్మ వెనకాలే అమ్మకూడా వొచ్చింది. ఎవరితోనూ అవసరంగా మాటాడని అమ్మ శంకరం మామయ్యతో పదినిమిషాలు మాట్లాడింది.

శంకరం మామయ్య మాకు అంతదూరమూ దగ్గిరా కాని బంధువు. చిన్నప్పుడు పార్వతత్తని అతడికిచ్చి పెళ్లి చెయ్యాలనుకొనే వాళ్లు. కాని కాలక్రమాన పెద్దచదువులు చదివి మామయ్య కొరకరాని కొయ్య అయిపోయి ఎవరిమాటా వినటం మానేశాడు. మొదట్లో చదువుపూర్తయ్యాక పెళ్లిసంగతి చూసుకుందామనేవాడు. తరవాతరవాత చదువు అయిపోయేటప్పటికి పార్వతినే చేసుకోవాలని రూఢిగా నిర్ణయం లేదనేవాడు. అవేనా వాళ్ల నాన్నతోటీ, అమ్మతోటీ గాని మాదాకా వొచ్చేవి కావు. అసలు శంకరం మామయ్య మేమెవ్వరం గుర్తుపట్టలేనంత కాలం మాకు కనిపించనే లేదు. అందుకనే కొద్దికొద్దిగా తెలుస్తున్నప్పట్నుంచీ నేను కూడా పార్వతత్త పెళ్ళివిషయంలో అందరూ ఈ శంకరంగార్నే ఎందుకు ఎంచుకోవాలి అని అడిగేవాణ్ని. పై సంబంధాలు వెతికితే పార్వతత్తకి పెళ్ళయేపోవని నా నమ్మకం.

మొన్న మూడు నెల్లక్రితం నేనూ, పార్వతత్త, అమ్మా, నాన్నా రాజశేఖరం తాతయ్యగారింట్లో జానికమ్మత్తని పెళ్ళికి వెళ్ళాం. రాజశేఖరం తాతగారు శంకరం మామయ్యకి పెత్తండ్రేగా! ఆ పెళ్ళికి ఈయనా వొచ్చాడు. పెళ్ళిలో మేం వున్న రెండురోజుల్లోనూ నాన్నతో ఈ శంకరం మామయ్య ముక్కసరిగానయినా మాట్లాడలేదు. మేం యింటికొచ్చి ఆమాటే అనుకున్నాం. దాంతో నాయనమ్మ పెదవి విరిచేసి "అబ్బే! వాడు దీన్ని చేసుకోడురా! ఇక అడిగీ లాభంలేదు"అని తొంభైతొమ్మిదోసారి అన్నది — నేనే పార్వతత్త అయితేనా, నేనే అతన్ని చేసుకోనని గట్టిగా చెప్పేద్దును. ఏమిటి, అతని గొప్పేమిటి, అనిపిస్తుంది నాకెప్పుడూ. కాని పార్వతత్త వాటం చూస్తే నాకు కడుపులో తిప్పేది. శంకరం మామయ్య ప్రసక్తి వొచ్చేసరికి సిగ్గుపడిపోయి అక్కణ్నించి వెళ్లిపోయేది.

పెళ్లినించి మేం వొచ్చిన రెణ్నెల్లకి శంకరం మామయ్య తమ్ముడు అనకాపల్లి వెళుతూ దిగి మాయింటికొచ్చాడు. అతన్తో నాయనమ్మ అవీ ఇవీ మాట్లాడుతూ, 'పార్వతత్తకి ఇక పై సమ్మంధాలు చూసుకోడమే, శంకరం యిలా మొండిచెయ్యి చూపించాడని అంటూ చాలా ఇదయింది. దాంతో అతను చాలా ఆశ్చర్యపడిపోయి "అరె! మీకింకా తెలీదాకి అన్నయ్య పార్వతిని పెళ్ళాడుతానని నాన్నకి చెప్పి పదిహేను రోజులు దాటిందే!" అన్నాడు.

దాంతో అందరికీ మతులు పోయాయి.

నాన్న ఆరాత్రికి రాత్రి శ్రమపడి శెలవు సంపాదించారు రెండురోజులు. మర్నాడు పొద్దుటే విజయనగరం వెళ్లారు.

* * *

పార్వతత్త సహజసౌందర్యం గలది. నా దృష్టిలో అందమైంది అంటే దానికి కనీసం తెలివి లేదన్నమాట. నాన్న నా నిర్ణయాన్ని చాలా ఆమోదించేవారు. అందరాడపిల్లల్లాగా కాకుండా చదువు నాకు సక్రమపద్ధతిలో అందించేవారు నాన్న.

పార్వతత్త చాలా అందంగా వుంటుంది గాని చదువెరగదు. తాతయ్య పోయేవరకూ నాన్న ఆమెని పల్లెటూళ్ళో వొదిలెయ్యడం వల్ల ఆమెకి చదువులంటలేదు. చదువేకాదు, సంస్కారమూ విమర్శనా జ్ఞానం యిలాటి ఎడ్యుకేటివ్ వాల్యూస్ ఏవీ అంటలేదు. దీనితోపాటు పిత్రార్జితం అంతా అప్పూ సప్పూ తీర్చడానికే సరిపోయిగాని అత్త పెళ్ళికి కేటాయించడానికంటూ ఏమీ లేకపోయింది. ఇలా చదువూ, డబ్బూ రెండూ లేకపోవడాన్ని పార్వతత్త ఏళ్ళు పెరుగుతున్నకొద్దీ నాన్నకి కొంచెం కొంచెం బరువెక్కింది.

శంకరం మామయ్య వొస్తూనే "అత్తా!" అని కేకేశాడు.

పార్వతత్త పరుగో, పారిపోయింది వొంటింట్లోకి.

అతను జోళ్ళు విప్పుకుంటూవుంటే నాయనమ్మ వొచ్చింది. వెనకాలే అమ్మ వొచ్చింది. ఆవెనక పార్వతత్త చీరవొస్తోంది.

నాయనమ్మకి మొహమంతా సంబరమే. మాటే రాలేదు.

సావిట్లో హేండ్ బ్యాగ్ పెట్టబోతూ వుంటే అమ్మ అడ్డుపడి తీసుకుపోయి మధ్య గదిలో పెట్టించింది.

"పరాయివాళ్ళలాగ సావిట్లో పెడ్తున్నారేం సంచీ!"అన్నాను నేనూ మాటకి.

ఆయన నాకేసి చూశాడు. "ఈ పిల్ల... బావకూతురేనా అత్తా!" అన్నాడు అనుమానంగా.

"అవును నాయనా, నువ్వెరగవూ!" అంది మామ్మ.

"ఎరగనత్తా. చిన్నప్పుడు చూశానుగాబోలు. అయినా బావకి ఇంత కూతురుందని అనుకోలేదు."

"మొన్న జానికిపెళ్లి కదివొచ్చిందే,..." అంది అమ్మ—

మామ్మ కాఫీ పెట్టించడానికి వంటింట్లోకి వెళ్లింది. శంకరం మామయ్యగార్ని ఇతర ప్రశ్నలు అడుగుతోంది అమ్మ. "మీ అమ్మా వాళ్లూ బాగున్నారా" అంటూను.

"నాన్నకి ఈ భోగట్టా చెప్పడానికి ఫోను కోసం నేను పక్కవాళ్ళింటికి వెళ్లాను. ఆయన ఎలా సంతోషిస్తారో చూడాలని అనిపించింది.

* * *

మామయ్యకి కాఫీ ఇస్తూ "పార్వతత్త మిమ్మల్ని చూడగానే కాఫీ చేసిందండీ, అందుకే ఇంత అర్జంటుగా తయారయింది," అన్నా, మాట కలపడానికి.

అతను మాటాడలేదు. కాఫీ బాగుందని కాబోలనుకొన్నా.

"ఏం చదువుతున్నావమ్మాయ్!" అన్నాడు.

"ఇంటరు పార్టువన్ తప్పానండీ," అన్నాను. నాకేం, అతన్తో మాటాడ్డానికి మొహమాటమా కి...



# ★ శంకర పార్వతీయం ★

"వాట్! అప్పుడే ఇంటర్వ్యూ! వాట్స్ యువర్ ఏజ్?"

అతను "వాట్" అంటూంటే ఏదో బాగుంది. చాలా సిగ్నిఫికెంట్ గా కూడా వుంది.

"పదిహేడో ఏడొస్తోంది. మొన్న ఫైనల్లో వయస్సు చాలని ఏదో గడబిడ చేశారు కూడానూ. మళ్ళీ మార్కులూ అవీ చూసి డి. ఇ. ఓ. గారికి రిపోర్టు రాసి కట్టనిచ్చారు," అంది అమ్మ.

"వాట్! మరి ఇంటరు పోయిందేం, అ మార్కులు ఇంటర్లో రాలేదా?"

"పోనండీ - నాకొంచెం ఇంగ్లీషులో పోట్," అన్నాను.

"అరె! ఇంగ్లీషులో పోటా? ... నా కెప్పుడూ వుండేదిగాదు," అని కొంచెం వింటానికా అనుకున్నాడాయన.

"మీకెందులో నండీ, మీ పోటూ?" చెప్పానుగా, మాట కలిపేందుకే అన్నాను.

"పోనీ. నా కెందులోనూ పోటు వుండేది గాదు," అని అతను నవ్వాడు.

హాండ్ బ్యాగ్ లోంచి ఏదో తెలుగు నవల తీశాను కొంతర్లో మామయ్య. అమ్మ మెల్లిగా అక్కణ్ణించి వెళ్ళింది ఏదో చెప్తూ. అమ్మ ఏం చెప్పిందో నన్నా వినకుండా నేను పుస్తకం తెరిచి చూస్తున్నాను.

ఈజీచెయిర్ లో పడుకున్న మామయ్య పుస్తకం విప్పగానే ... నల పేరు కనబడింది. అది నేను చాలా ... జిల్చింది ఇష్టపడి సంపాదించలేకపోతున్నది.

"అరె! గృహదహనమా? చదివేశారా?" అన్నా.

"వాట్! కావాలా?"

"అఁహాఁ. మీరు చదివే యివ్వండి."

"లేదు లేదు - చదవండి. నేను చదవడం ఏనాడో అయింది. నా కేదైనా పత్రిక పడెయ్యండి." అంటూ పుస్తకం నా వేపు విసర బోయాడు.

నేనే వెళ్లి తీసుకున్నాను. తీసుకున్నంత సేపూ అతని కేసే చూశాను. అతనూ చూశాడు. ఆ చూపుల్లో ఎంత శక్తివుందని! ఎవరి చూపులైనా కనీసం కిందకి దించే నా తీక్ష్ణదృక్కులకి అతను నిటారుగా నిలబడి బండలా ఎగిరేదు—

* * *

మామయ్య ఒక రాత్రి రెండు రోజులూ వుండి వెళ్లాడు. ఇంకా వుండమని అమ్మ, నాన్న, మామ్మ అన్నారు గాని ఉద్యోగం తప్పుకోదన్నాడు. ఏదో ప్రమోషను విషయంలో ఎవరో ఆఫీసరు దగ్గిరికొచ్చాట్ట కలవాలి చోటలేదని ఈ మారొచ్చినప్పుడు మూడ్రోజులు వుంటాననీ అన్నాడు.

మామయ్య అందరూ అనేటంత కరుగా లేదని నాకు బోధపడింది. కాని నేనీమాట అనేసరికి అందరూ ఎదురుతిరిగారు. నా తర్కజ్ఞానమూ, వాదనా వృధా అయ్యాయి. మామయ్య శుద్ధ బాబూ, మహా నెట్టూ అన్నారు.

మామయ్యమాట కదిలించి పొయ్యిలో పెట్టినట్లుంటుంది. మన ప్రశ్నకి అతను జవాబే చెప్పవలసి రావాలిగాని, మళ్ళీ మనకి ప్రశ్న వేసే అవకాశం ఇవ్వడు. అది చూసి తలబిరుసంటే అన్యాయమే—

అభిప్రాయాలు ప్రవర్తనమూ మార్పులో లేరు కొందరు. మా యింట్లో నా తప్ప అందులో చేరతారు.

మామయ్య వరకా అయినవాడు. వరదాతో సమయస్ఫూర్తి వుంది. ఉన్న ఒకే ఒక దుర్గుణం అజాగ్రత, వరాకు. ఆలోచనలో వుంటే ప్రపంచం మరిచిపోవడమే.

అతను వెళ్ళిన మర్నాడే కాలేజీలో, కిటికీ పక్కని ఈజీచెయిర్లో సిగరెట్టు కాలుస్తూ

ఆలోచిస్తున్నాడు. కాలుతూ వున్న సిగరెట్టు విసిరేస్తే అది ఎక్కడో పోయి పడాల్సింది వాకిలిగోతాడుకి వేలాడేసిన నాన్న చొక్కా జేబులో పడింది. చొక్కా పూర్తిగా పనికిరానంతగా కాలిపోయాక 'ఎక్కడో గుడ్డ కాలినవాసనేస్తూంది, కంటెంట్లోవాళ్ళు చూసుకోండోయ్' అని కేక పెటాడు.

అసలు సంగతిచూసి అందరూ గొల్లున నవ్వారు.

ఏమో. నేనతన్ని, అతని పరధ్యానాన్ని క్షమించి భరించాను. ఆలోచనలో వున్నప్పుడు ఏకాగ్రతలో పరధ్యానం ఉండదా ఏం మరి?

"నిద్దరొస్తోంది. ఇలా వొళ్ళు వాల్చిపడుకుని వుంటాను. ఎవరేనా పుస్తకం చదివితే అయిదునిమిషాల్లో వొస్తుంది నిద్ర," అన్నాడు మామయ్య.

"నే చదవనా?" అన్నా.

"ఓ! థాంక్స్."

నేను పుస్తకం తీసి ఏదో కథ చదువుతున్నా.

"బాగా స్పీడుగానే చదువుతున్నావు. తప్పులు రావటంలేదు." అన్నాడు.

"బాగుంది. తప్పులుకూడా రావాలా ఏమిటి?"

"అది కాదుగాని పార్వతి ఇలా చదవగల్దా?"

"ఓహో అదా మీ సందేహం?" మామయ్య ఆలోచనకు నాకు సరదా వేసింది. తృప్తిగా నవ్వుకున్నాను. "తెలుగయితే బాగానే చదువుతుంది. మధ్య మధ్య ఇంగ్లీషు మాటలొస్తే అక్కడ పోట్లు. ఎటొచ్చీ రైటింగు కొంచెం పెద్దసైజు అంతే-అయినా మీరు వూరుకుంటారా? మీ సావాసం వారంరోజులు చాలు. ఎద్యుకేషను రావటానికి" అన్నా.

"వ్హాట్? అంత ఉబ్బేస్తున్నావేంటి నన్ను?"

"కాకపోయినా అత్తయ్యకున్న గ్రహింపుశక్తి అలాంటిది."

"పోనీలే ఆ మాత్రం వుంటే చాలు," అని మామయ్యనవ్వాడు.

"మీకు నిజంగా నిద్రరావటంలేదు," అంటూ లేచి ఇవతలికి వచ్చాను. గది తలుపుదగిర పార్వతత్తెవుంది. నేనుబిగ్గరగా నే "పార్వతత్తా! నువ్వు ఈపాటికి ఏబీసీడీలు మొదలుపెట్టడం మంచిది. పెళ్లవగానే మామయ్య నిన్ను ఫస్టుఫారంలో చదివేస్తారట." అన్నా నవ్వి.

"ఫా;" అని నాకన్నా మూడేళ్ళు పెద్దయిన పార్వతత్త నాదగ్గిర సిగ్గుపడింది.

* * *

నెల తిరక్కుండా మామయ్య మళ్లా వొచ్చాడు. ఈసారి అందరూ అంత సరదా పడలేదు. కాని ఆదేం కనబడలేదు బైటికి.

వచ్చినరోజు సాయంకాలం సినిమాకి వెళదాం రమ్మన్నాడు. నాన్న ఏడుగంటలదాకా ఇంటికి రారు. పార్వతత్త మామయ్యతో సినిమా మాట అటుంచి వంటిల్లు దాటి ఇవతలికి రాదు. రానంది. అమ్మ పెద్దా కాక చిన్నా కాక రానంది. నాకు మట్టుకు తప్పలేదు.

నాలుగింటికి ఆలోచించుకున్న వాళ్ళం నాలుగున్నరకే బయలుదేరాం. అలా మెయిన్ రోడంటబడునూ సరస్వతీ రీడింగు రూం, టవున్‌హాలూ, బీచీ చూసుకొని లైట్ హవుస్ దగిరకేరాం. లైట్ హౌసు ఎక్కి మళ్లివొచ్చి బీచిలో కూచున్నాం.

బీచిలో గంట కూచున్నాం. ఎన్నో విషయాలు మాట్లాడుకున్నాం. అతను అడగనిదంటూ లేదు. చిన్నప్పట్నించీ నేనెలా పెరిగానో, పార్వతత్త ఎలా పెరిగిందో— నాన్న మద్రాసులో పెనిటెన్షరీలో పని చెయ్యడము, అప్పటి నాన్న సెకొలజీ— సాయంకాలం ఒకోనాడు ఏదైనా మరణదండన అమలుజరిపి వొచ్చినప్పుడు ఆయన పడ్డ బాధ—అన్నీ నేను చెప్తే మానవ హృదయంమీద ఎంతో చక్కగా మాట్లాడాడు. ఎంతో ప్రాపంచికంగా ఆలోచిస్తాడు మామయ్య. అతను చెప్పేవి అన్నీ తార్కి—


# తరచుగా మూత్రవిసర్జన

తరచుగా మూత్రము వెలువడుట మిక్కిలి ప్రమాదకరమైనచిహ్నము. శరీరాన్ని గుల్లచేయడమేకాకుండా యీ వ్యాధి. తనబంధంలో చిక్కిన వారిని అరోజుకారోజు మృత్యువుకు అపన్నుని చేయును. ప్రథమదశలో శారీరక మానసికశ్రమలకు యిచ్చగించకుండుట, నడుములో నొప్పి, చూపు మాంద్యము, తొడల్లో తిమ్మిరి, నరముల బలహీనతతో యీ వ్యాధి పొడచూపును. పై లక్షణములతోకూడిన వ్యాధికి వెంటనే తగిన చికిత్స చేయించకున్నచో. అధికదాహం. ఆకలి, గొంతు నోరు యెండుట, దురదలు, కాళ్ళలో పగుళ్లు పూతంతగ్గడం, శరీరమంతా పోట్లు, కీళ్ల నొప్పులు, కంటిపొరలు, క్షయ, గడ్డలు. రాచపుండ్లు, యిట్టి భయంకర బాధాకరమైన వ్యాధులు మెన్నో సంభవించవచ్చును.

"వీనస్‌ఛారమ్" మాత్రలు వాడి, అనేక వేల మంది తమబాధల నుండినివారణపొంది మృత్యుకరాళమునుండి రక్షింపబడిరి, "వీనస్ ఛారమ్" శాస్త్రీయ పద్ధతులమీద, ప్రాచీన యూనానివైద్యవిధానప్రకారం అమూల్య ఓషధుల శాకపదార్థముల, స్వాభావిక క్షారముల సారముతో తయారైనవి. "అమిత దాహం తగ్గి.... పలుమారు మూత్రవిసర్జనచేయు అవసరము. 2 లేక 3 రోజులలోనే మీకు చాలాభాగము నివారణగును కొద్ది రోజులలోనే మీకు సగానికిపైగా స్వస్థత చేకూరినట్లనిపించును. "వీనస్ ఛారమ్" కొద్ది వ్యయముతో, సుఖముగా, తేలికగా సేవించవచ్చును. దీనికి ప్రత్యేకపథ్యము లేదు. నిరాహారముతో వుండే అవసరంలేదు. రోగులు పుష్టికరమైన ఆహారము తినేందుకై రోగులు యిదివరకటికంటే యెక్కువరకాల ఆహారపదార్థములు తీసికొనవచ్చును. వివరములు గల ఇంగ్లీషు కరపత్రములు అడిగినచో ఉచితముగా పంపబడును.

ధర: 50 మాత్రల సీసా రు. 6-75


ప్యాకింగు పోస్టేజి ఉచితము.


లభించు స్థలము:

Venus Research Laboratory (A.P.W)

P. C. Box No. 587, Calcutta







అక్షరావళి

ఫొటో: వి. కేశవశర్మ.

# ★ శంకరపార్వతీయం ★

కంగా వుండి వినేవాళ్లని మాట్లాడనివ్వవు.

జీవితంలో- నాన్నకీ, అమ్మకీ, పార్వతక్కీ - నాకూ, ఎవరికెలాటి సమస్యలుంటాయో అన్నిటిగురించీ మామయ్యతో నేనాగంటలోనూ చర్చించాను. ఆరుగంటలు అయిపోతున్న కొద్దీ కష్టమనిపించేసింది. వాగురించి తన భావన సరిపోయిందన్నాడు. తను అన్నీ సరిగ్గా ఊహించగలననడానికి నేనే సాక్ష్యమట.



నారసింహ లేహ్యాము

బంగారుతో చేరినది. మేహము. రక్తాశ, నిస్సత్తువ వగైరా హరించి బలము రక్తవృద్ధికల్గించును. 20 తు డబ్బీ రు. 3-4-0. పోస్టేజిరు.1-1-0

వి. వి. ఎ. అండ్ కంపెనీ ఆయుర్వేద సమాజం.

పెరిదేపి (PO) నెల్లూరుజిల్లా,

"ఎంత ప్లెయిన్‌గా మాట్లాడతారండీ మీరూ!" అన్నా ఆశ్చర్యపడి.

"వ్వాట్! ప్లెయిన్‌గా మాట్లాడక?" అన్నాడతను ఏదో ఆనందంలో.

నేనూ ఆయన "వ్వాట్" అంటుంటే చాలా సరదాపడి "వ్వాట్?" అన్నాను.

"ఓహ్, ఆది నావ్రూత పదమని కనిపెట్టేశావా? యు వార్ అఫ్ కోర్సు టూ లేట్," అని నా చెయ్యి పట్టుకున్నాడు.

నేను నవ్వుతూ మెలగా చెయ్యి విడిపించుకున్నాను.

"ఏమట్లా నవ్వుతావ్?... లేదామా?" అని లేచాడాయని.

లేచాం. మౌనంగా బస్సురోడ్డు మీదికి నడిచివొచ్చాం. సిటీ బస్ మీద మార్కెట్టు వరకూ వెళ్లాం. అక్కణ్ణించి సినిమాకు పోయాం.

* * *

నిసిమానించి ఇద్దరం ఒక్క రిక్షాలో రావడం నాకేకొంచెం ఇబ్బందిగా అనిపించింది. అదీ ఇంటికొచ్చేముందు మరీనూ. ఆయన రెండు రిక్షాలు పిలవమంటే మేమో పిల్చాడు. కాని నేనే "ఎందుకులెండి, దండగ," అన్నా.

మామయ్య నా ఇబ్బంది గమనించి "నువ్వు సరిగా ఉండటంలేదు. నేను దిగి నడిచి రానా, ఇలు దగ్గరయింది?" అన్నాడు.

అంతదగ్గర్లో దిగి నడవడమూ నాకు అంత సమంజసంగా అవుపించలేదు. అది అంతకంటే అసౌఖ్యంగా వుంటుందనిపించింది.

ఏమైనా అతన్ని దిగనివ్వలేదు.

మర్నాడు పొద్దుట మామయ్యమీ మత్తో ఫిర్యాదు చేశాడు. "మీ ఇంటికొస్తే ఏమీ తోచదత్తా." అని— "ఎవరూ మాట్లాడరు. అలా ఊ పుస్తకాలు ఎంతకని చదవనూ?— ఇహ ఇప్పట్లో మీ ఇంటికి రాకూడదను."

"ఆఁ అవును మరి. అయినా మా మాటలు మీకేం రుచిస్తాయి? పుస్తకాలో, సినిమాలో వుండాలి మీకు. ఇప్పుడుమాజాన కేవుందనుకో కాని పుస్తకాలేమిటో స్నేహితులేమిటో

# శంకర పార్వతీయం

గాని మాతో అసలు మాట్లాడదే!" అని పోరి ప్రారంభించింది మామ్మ.

*  *  *

ఆ సాయంకాలమా మాడున్నరకి మామయ్య "ఏం జానకీ-ఎటేనా వెడదామా ఇవ్వాళా? నిన్నటా ఏదో కబుర్లు చెప్పకొంటూ..." అని అడిగాడు.

నాకు నిన్నటి సమావేశం అసంపూర్ణంగా వేకనబడింది. కాని "ఎందుకు లెద్దురూ" అనేశాను.

"ఇవ్వాళ యూనివర్సిటీకేసి వెడదాం. నేను చదువుకోనేటప్పుడు కూడా యూనివర్సిటీ బిల్డింగ్సు చూడలేదు."

"సరే వెళ్దాంలెండి. ఇంకోగంట పోయాక బయల్దేరుదాం?" అన్నా.

నాలుగయ్యేక బయలుదేరాం. యూనివర్సిటీ బిల్డింగ్సు చూసి అతనంత ఆశ్చర్య పోడం నేను ముందుగా ఊహించలేదు. శెలవులవటాన్ని ఏదీ తెరిచిలేదు. హాస్టల్సులో మటుకు ఇంటికి వెళ్ళని స్టూడెంట్సు అక్కడక్కడ వున్నారు. వినయ విహార మేడమీద అంతస్తుకి ఎక్క ప్రకృతి దృశ్యాలు చూచాం. "వాల్తేరు ఊరుచూచి బీచికి వెళ్దాం" అన్నాడు మామయ్య.

బీచిలో కూచుని సుమారు ఒక ప్యాకెట్టు సిగరెట్లదాకా కాల్చేశాడు మామయ్య. అదయిపోయేసరికి లోకంమీద మాకు సంబంధించిన భోగట్టాలూ అయిపోయాయి.

శంకరం మామయ్య నిశ్చలంగా ఆలోచిస్తున్నాడు. నేనతన్ని కదల్చక ఇసకలో ఏవో బొమ్మలు వేసుకొంటున్నా మధ్య మధ్య అతనికేసి చూస్తే సాగరగాంభీర్యం తప్ప ఏం కదలిక లేదు.

ఒక్కసారి "జానకీ!" అన్న పిలుపుతో ఇటు తిరిగాను.

"ఒక్కమాట చెప్తాను వింటావా?... దీంట్లో నీ సలహాకూడా తీసుకోందే ఏపనీ చెయ్యలేననుకో—"

అతనికి నేను సలహాచెప్పేపాటి దాన్నా అని లోనే అనిపించింది. అంతగా నన్ను నే చెప్పుడూ చిన్న బుచ్చుకోలేదు. అదే అన్నాను.

"మరేంలేదు. ఇది నీకు కూడా సంబంధించిన విషయంగనక. లేకపోతే నాకెవరి సలహా అక్కర్లేకపోను. అయినా నీలాంటి వాళ్ళ సలహా దేంట్లోనయినా అవసరమే అని నువ్వే రుజువు చేసుకున్నావు తే—దానికెం గానీ-నేనీసారి విశాఖపట్నం రావడం నీ కోసమే అని నీకు తెలుసా?"

నాకోసమా?

"నీకు తెలీకపోడం అన్యాయం. పోస్టెడ్ ఇడోంట్ మైండ్ ఈసారి నీ కోసం. వొచ్చాను. నిన్ను వొదల్లేక ఈసెల్లాళ్ళూ కష్టపడి చివరికి వొచ్చాను. నిజానికి ఈ సెల్లోనూ చేసెంతో మారాను. పూర్తిగా నీవాణ్ణి అయిపోయాను. నేను పొరపాటు చేస్తున్నానా అని రెండు మూడుసార్లు అనుమానంకలిగింది. అది తేల్చుకోడానికే నేనీసారిరావడం. కాని ఎంతచూసినా నీమీద గౌరవం, కొంచెం ఎక్కువయిపోతున్నాయిగాని మరోలా అవడం లేదసలు.

నాకు నోటంట మాట రావటం లేదు.

"—ఈ మార్పు - అంతా ఒక పెద్ద ప్రాసెస్సు. క్రమంగా నీకు వినిపిస్తా ననుకో—ఒక్కటి చెప్పు. పార్వతిని కాదని నిన్ను చేస్కోడం నీకు ఇష్టమేనా?

అలా డవున్ రైట్‌గా అడిగితే ఏం చెప్పను?

"అఫ్‌కోర్సు. నీకు నామీద నమ్మకం కుదరడం కష్టమేనని నాకూ తెలుసు. ఒక్క సెల్లాళ్ళలో ఇలా మారిపోయిన నేను ఇక ముందు మట్టుకు తిన్నగా వుంటానా అని ఎవరైనా అనుకుంటారు. కాని ఇది నా పరిణామదశ. ఈ మార్పుతో అది సరి.—బోధపడుతూందా?...అర్థ్వే!—లేదు! ఎంత ప్రయత్నం నానుంచి జరిగినా మీ పార్వతత్త నన్నసలు ఆకర్షించందే! నే నేం చేయ్యను?"

నాకా? స్ఫుటంగా ఒకే రూపు గోచరిస్తున్నది. దేశంలో డబ్బూ చదువూ లేక పెళ్ళీ జీవితమూ ఆగిపోయిన వేలాది ఆడపిల్లలందరికీ ప్రతినిధిగా నిలబడ్డ దౌర్భాగ్యదేవత పార్వతత్త! ఎన్నో విలువలున్న, ఎంతో కష్టపడి ఆకర్షిస్తేగాని దొరకబోని ఈశంకరం మామయ్యనుంచి సభ్యతకోసం దూరంగా వెళిపోతున్న పార్వతత్త నా సొంత మేనత్త!

నాన్నా, మామ్మ పై సమ్మంధాలు వెతకరు. ఈ శంకరం మామయ్యను కాస్తా నే కట్టుకుపోతే పార్వతత్త మాటేమిటి! అప్ప ప్రయత్నంగా ఏదో గొణిగాను.

దాన్ని గురించి నాకూ బెంగగానే వుంటేది. ఆ లెఖ్ఖని నాకు దానిమీదున్న సింపతీ నీకూ లేదేమో, అందుకనే దాన్ని వలంటరీగా నేను చేస్కోడతానని వొప్పుకున్నాను.—కాని నాకూ కొన్ని ప్రాబ్లెమ్సు వున్నాయి. అవి నువ్వూ నేనూ వుంటేగాని సాల్వు కావు—అందుకోసం ఈ మార్పులో పడవలసి వొచ్చింది, కాంట్ హెల్ప్!" అన్నాడు మామయ్య చాలా లోతుగా.

నాకేం తోచలేదు.

"ఏమిటి నీ సలహా? నన్నేం చెయ్యమంటావు?

సిగువెయ్యటం మొదలుపెటిందిక ఎప్పుడూ లేంది! అంత సిగులోనూ మామయ్య మొహం చూడాలన్న కోర్క పుట్టింది. తలెత్తి చూశాను.

మామయ్య పరమేశ్వరుడి బొమ్మలా వున్నాడు; నిర్వికారంగా. చెప్పదల్చుకున్నంతా చెప్పేసి జవాబుకోసం ఎదురు చూస్తున్నాడు.


"నీ సలహా చెప్పవా?" అంటూ ప్రాధేయాన్ని సూచించి నా చేతులు రెండూ మృదువుగా పట్టుకొన్నాడు.

"పోదాం మామయ్యా..." అన్నా కష్టపడి. మామయ్యా అన్న సంబోధన అతనికి తగలాలని నొక్కి పలుకుతూ. అతనికది పట్టలేగా?

"అమ్మయ్యో, పోవడమే?—ఊహుం. మన సమస్య ఏం చెయ్యాలో చెవితేగాని పోవడం వట్టిది.—ఏం, నీకింకా ఎప్లయి చేసుకోలేకపోతున్నావా? అందులో అరం లేదు. నీకుమటుకు పెళ్ళి కావక్కర్లేదూ? ఆమాట నీకూ తెలుసనుకుంటాను..."అంటున్నాడు మామయ్య.

మామయ్య మాట కాదనడానికి, వున్న ప్రాపంచికాలోచనలు పోయి ఆదర్శాల్లోకి దిగిపోవాలి. చాలవుతుందేమో ఎవరైనా అడిగి చూడాలి. పాతికేళ్ళన్నా నిండని మామయ్య మానవత్వం ఊరికే నే అంత వేడెక్కిపోయిందా? ★



పెప్స్



లోక ప్రసిద్ధయిన గొంతు మరియు గుండె బిళ్లలను రొమ్ము పడిశెము

త్వరితంగా నివారించ బడినది

గొంతు నొప్పి, రొమ్ము పడిశెము, దగ్గులు, జలుబులు, గొంతు మరియు గుండె బిళ్లలైన పెప్సుతో త్వరితంగా నివారించబడును. ఒక పెప్సును చప్పరించి ... వ్యాధికారక క్రిములను చంపి, నొప్పిని పోగొట్టుచర్యను జరిపే అందలి శమనకరఆవిరులను ఆస్వాదించండి.




పెప్స్

గొంతు మరియు గుండె బిళ్లలు

మందుల వ్యాపారు లందరి వద్దనూ దొరకును.

ఏ. ఇ. పుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లి

FPY.56-TEL

సోల్ ఏజెంట్లు : దాదా & కంపెని, 86, సైనప్ప నాయకన్ వీధి, మద్రాసు-8